MY EXPERIENCES WITH THE COOL NEST- VRUSHAMANI FOUNDATION (THE LEADERSHIP SCHOOL)

పేరు: కూన. కూర్మారావు

తండ్రి: కూన. సింహాచలం

తల్లి: కూన. అన్నపూర్ణమ్మ

Intruduction:-

దొరలు దోచలేరు, దొంగలెత్తుకపోరు
భాతృజనము వచ్చి పంచుకోరు
విశ్వవర్ధనంబు విద్యా ధనంబురా!
లలిత సుగుణ జాల! తెలుగు బాల! ; విద్యాధనం అన్ని ధనముల కంటే గొప్పది. విద్యను అందించుటయే విద్యాదానము. అటువంటి విద్యాదానము అన్ని దానములకంటే ఉత్తమమైనది. విద్యాదానమే ప్రధానముగా వెలసినటువంటి ఓ చదువులమ్మ గుడే ఈ వృషామణి ఫౌండేషన్. తెలివైన పేద పిల్లలకు విద్యాదానము చేయుటకు ఈ ఫౌండేషన్ వెలసింది. అటువంటి ఈ వృషామణి ఫౌండేషన్ లో ఒక విద్యార్థినైనందుకు చాలా సంతోషిస్తున్నాను మరియు గర్వ పడుతున్నాను.

My Intruduction & family:-

మాది చాలా పేద కుటుంబం. మా నాన్న గారు మెకానిక్ గా పని చేస్తున్నారు. పెద్దకుటుంబంగావున వచ్చిన డబ్బులు సరిపోవు. అటువంటి సమయంలో నాకు ఇంటర్మీడియట్ మంచి కాలేజీలో చేరి చదువుతా

నమ్మకం చాలా వరకు పోయింది. పదవ తరగతి ఫలితాలొచ్చాక వందేమాతరం ఫౌండేషన్ వారు నన్ను సెలక్షన్ పిలవటం జరిగింది. అప్పుడు జరిగిన సంఘటనల్ని (పరీక్షలు ఇంటర్వ్యూ మొ॥) మొదటిసారి ఎదుర్కొన్నప్పటికీ చాలా మంచి అనుభవాల్ని మిగిల్చాయి.

నా అనుభవాలు:-

వందేమాతరం ఫౌండేషన్‌కు నేను 20-05-08 వ తేదీన చేరుకున్నాను. ఆ సమయంలో నాకు ఇంగ్లీష్ ప్రధానమయిన సమస్యగా ఉండేది. ఇక్కడ రెండు నెలల పాటుగా ఇంగ్లీష్ మేడమ్ (ఉమ మేడమ్) గారితో క్లాసులు చెప్పించి, మాతో మాట్లాడించటం వల్ల ఇప్పుడు ఇంగ్లీష్ బాగా మాట్లాడగలను. అప్పటికి తెలుగుమీడియం అనే భయం పోయింది. ఇక్కడ అన్నీ బాగా ఉన్నాయి. నేనూహించిన దానికంటే ఎక్కువగానే జరిగాయి. శ్రీ చైతన్య కాలేజీలో చేర్పించటం, మంచి హాస్టల్‌లో పెట్టి చదివించటం నిజంగా నేనూహించలేదు. మా సార్ వాళ్ళ సొంత ఇంటినే మాకు హాస్టల్‌గా ఏర్పరిచారు బయట హాస్టలయితే తక్కువ డబ్బుతో తేలిపోతుంది కానీ ఎక్కువ ఖర్చుపెడుతున్నా మమ్మల్ని తన ఇంట్లో పెట్టి చదివిస్తున్న శ్రీ జగన్మోహన్‌రావు సార్ గారికి నేను ఎల్లప్పుడు కృతజ్ఞుడినై ఉంటాను.

ఫౌండేషన్‌లో ప్రతీ రోజూ ఎంతో సంతోషంగా గడిచింది. ఈ సమయంలోనే అనేక విషయాలు తెలుసుకున్నాను. నా వ్యక్తిత్వం కూడా చాలా మెరుగైంది

జగన్నాథన్ సార్ గారు ఎప్పుడూ ఎంతో ఆప్యాయంగా ఉండేవారు. అంత పెద్దవారైన సార్ మాతో సంతోషంగా మాట్లాడితే మాకు ఎంతో ఆనందంగా ఉండేది.

ప్రతి శనివారం సార్ ఎవరో ఒక విద్యావేత్తను తీసుకొచ్చి వారితో మాకు వ్యక్తిత్వ వికాసం జరిపించారు. సార్ ప్రతిరోజూ ఎన్నో మంచి విషయాలు చెప్పేవారు. ప్రతి శనివారం డిబేట్ కండక్ట్ చేసేవారు. దానివల్ల ఇంగ్లీష్ బాగా మాట్లాడటం రావటంతో పాటు మంచి మంచి విషయాలు తెలిసాయి.

చక్రధర్ సార్ అమెరికా నుండి వచ్చారు. ఆయన ప్రతి వారినీ సంభోదించే తీరు నాకు బాగా నచ్చినది. ఆయనను చూసి నేర్చుకోవలసినది చాలా ఉంది. సార్ మమ్మల్ని "సెవెన్ హ్యాబిట్స్ ఆఫ్ హైలీ ఎఫెక్టివ్ పీపుల్" చదవమన్నారు. ఆ బుక్ నుండి చాలా నేర్చుకున్నాను. పబ్లిక్ పరీక్షల్లో నేను బాగా ప్రతిభ కనపర్చాను. ఫస్టియర్ లో మార్కు బాగా వచ్చాయి. సంవత్సరం మొత్తంలో మూడుసార్లు మాత్రమే ఇంటికి వెళ్ళాను.

సెకండియర్ లో మొదటినుండి ఐఐటి ధ్యేయంగా బాగా చదివాను. ఐపిఇ ని పట్టించుకోలేదు ఫలితంగా మార్కులు తక్కువ వచ్చాయి. వినోద్ సార్ వచ్చి మంచి విషయాలు చెప్పారు. ఆయన వలన ఇంగ్లీష్ చాలాబాగా మాట్లాడటం వచ్చినది.

నా యందు గల మార్పులు:-

నేను ఫౌండేషన్ కు వచ్చినతరువాత చాలా మారాను. మొదటిది ఇంగ్లీష్ మాట్లాడటం. రెండవది అందరిముందు మాట్లాడటం. నేను మా స్కూల్ లో SPL అయినప్పటికీ ఎప్పుడూ అందరిముందు మాట్లాడలేదు. ఇక్కడికి వచ్చిన తరువాత సార్ మేడమ్ ప్రోత్సాహంతో బాగా మాట్లాడటం వచ్చినది. వ్యక్తిత్వ ప్రకారముగా కూడా మార్పులు వచ్చినవి. కంప్యూటర్ కు సంబంధించిన అనేక విషయాలు తెలుసుకున్నాను. నా ఫ్రెండ్స్ కూడా చాలా మంచివారు. వారి నుండి చాలా నేర్చుకున్నాను. కాలేజీలో ఫ్రెండ్స్ తో ఇంగ్లీష్ మాట్లాడటం, డౌట్స్ మొదలైనవి డిస్కస్ చేయటంతో కమ్యూనికేషన్ స్కిల్స్ బాగా మెరుగు పడ్డాయి. ఫౌండేషన్ లో ఇంగ్లీషు వాతావరణం ఉండటంతో ఒకరితో ఒకరు మాట్లాడుకోవటం వల్ల కమ్యూనికేషన్ స్కిల్స్ పెరిగాయి.

ఫౌండేషన్ కు వచ్చినతరువాత చాలా దర్శనీయ ప్రదేశాలకు తీసుకువెళ్ళారు. సాలార్‌జంగ్ మ్యూజియంలోని వస్తువులు, చార్మినార్, గోల్కొండ మొ|| చాలా అంతా కలిసి చూసాము. మేము ఎంజాయ్ చేసేటప్పుడు బాగా చేశాము అదే విధంగా చదువును సమర్థవంతంగా చేశాము. టైమ్ వేస్ట్ చేయలేదు.

టైమ్ మేనేజమెంట్ నేర్చుకున్నాను.

వివిధ రకాలైన వ్యక్తిత్వాలను ఎలా ఎదుర్కోవాలో, ఇక్కడకు వచ్చాక తెలిసింది. ఎందుకంటే మాలో వివిధ వ్యక్తులకు వివిధ వ్యక్తిత్వాలున్నాయి. అందర్నీ ఎలా మేనేజ్ చేయాలో నేర్చుకున్నాను. ఇది భవిష్యత్‌లో ఎంతో ఉపయోగపడుతుందని నేను అనుకుంటున్నాను. వివిధ ప్రాంతాల వారు ఇక్కడ ఉండటం వల్ల అందరితో స్నేహం చేయగలిగాను.

ఈ ఫౌండేషన్ ను చూసిన తరువాత, దీనిలో చేరిన తరువాత నేను కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్ని చేయాలని దృఢంగా సంకల్పించుకున్నాను. నాలాగే మిగతా వాళ్ళు కూడా ఆలోచిస్తున్నారు. ఫలితంగా ఇలాంటి సంస్థలు తమ సేవా కార్యక్రమాల్ని విస్తృత పరచటం వల్ల దేశానికి కూడా ఎంతో మేలు చేసినవారు అవుతున్నారు.

ముగింపు:- నేను మనస్ఫూర్తిగా చెబుతున్న విషయం ఏమిటంటే " వృషముక్తి ఫౌండేషన్‌లో చేరటం నాకు దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నాను. నా అభివృద్ధికి, మాలాంటి పేద తెలివైన విద్యార్థులకు సహాయం అందిస్తున్న దేవతయైన వృషముక్తి ఫౌండేషన్‌కు ఎల్లవేళలా నేను కృతజ్ఞుడిని.